




మంగళవారం 5-5-2026 పేజీలు : 6

## ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయా వివరాలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు ఆందోల్, సంగారెడ్డి డివిజన్లకు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాలలో  ప్రతి సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుపుతుందని తెలిపారు.డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

మిగతా 3లో...

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 4ః

ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు.భూసార పరీక్షల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమాలు మెదక్ జిల్లాలో పలు రైతు వేదికలలోఘనంగా జరుగుతున్నాయి.సోమవారం మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కౌడిపల్లి రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌడిపల్లి, చేగుంట, తూప్రాన్ లో కొందరు రైతులు ఆ దిశగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరలో ఉంది కనుక మార్కెట్ చేసుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు.

మిగతా 6లో...







## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ఎస్సై ఆహ్మద్ మోహినుద్దిన్

కొల్చారం, మే 4 ( ప్రజాజ్యోతి ):

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కొల్చారం ఎస్సై మోహినుద్దీన్ హెచ్చరించారు . మండల కేంద్రమైన కొల్చారం జాతీయ రహదారి పైన సోమవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల విషయమై జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

మిగతా 6లో...

# నేటి నుండి మహానందీశ్వర ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**జహీరాబాద్ మే 4( ప్రజా జ్యోతి న్యూస్ ):** నియోజకవర్గ కేంద్రమైన న్యాల్కల్ మండల కేంద్రంలో మంగళవారం నుండి మహా నందీశ్వర ఆశ్రమంలో పూజ్య శ్రీ శివానందగిరి మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు మే నెలలో నిర్వహించబడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా వివిధ పూజలు, హోమాలు, భజనలు చేపట్టనున్నారు. కార్యక్రమంలో భాగంగా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, మంత్రోచ్చా రణలు, భక్తి, గీతాలు, నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానం, సేవా కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు.ఆహ్వానించారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఆశ్రమ సభ్యులు, గ్రామస్థులు భారీఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అథితులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, బర్దిపూర్, శ్రీశ్రీశ్రీ 1008 సోమలింగి శివాచార్య స్వామి, బీచ్కుంద ఆశ్రమం. శ్రీశ్రీశ్రీ విరేశ్వర శివాచార్య స్వామి, ధనాసిరిశ్రీశ్రీశ్రీ 1008 మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, బర్దిపూర్.శ్రీశ్రీశ్రీ దేవగిరి మహారాజ్, ముంగి ఆశ్రమం.శ్రీ హవ మల్లినాథ్ మహారాజ్, నిర్గుడి.శ్రీశ్రీశ్రీ కాశీనాథ్ బాబా. పంచగామ.శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజ్, కొండాపూర్ ఆశ్రమమం, శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య స్వామి, తంగెడ పల్లి ఆశ్రమం, శ్రీశ్రీశ్రీ అంబిక శివయోగి స్వామి, దుబ్బాల ఆశ్రమం, శ్రీశ్రీశ్రీ వెంకట సాయి, రుస్తుంపేట్, శ్రీశ్రీశ్రీ డా॥ రాచయ్య స్వామి, రాజయోగ ఆశ్రమం, రంజోల్.శ్రీశ్రీశ్రీ రవీంద్ర మహారాజ్, మహారాష్ట్ర.శ్రీశ్రీశ్రీ సిద్ధయ్య స్వామి, న్యాంతాబాద్.శ్రీశ్రీశ్రీ అమృతప్ప మహారాజ్, కౌట-బి (బీదర్)శ్రీశ్రీశ్రీ సచ్చితానంద నరసింహాచార్యులు, మక్తా లక్ష్మాపురం, శ్రీ జ్ఞానేశ్వరి మాత మర్పల్లి ఆశ్రమం, శ్రీ ముక్తా బాయి మాతాజి, శబరిమాత ఆశ్రమం, గంగ్వార్, వైదిక నిర్వహణ:- శివ శ్రీ రావికోటి మఠం శివశక్తి శాస్త్రిగ, బర్దిపూర్ సంస్థాన్ వేద విద్యార్థులుతేది:12-05-2026 నాడు ఉ. 10:30 గం.లకు శ్రీ శివకుమార్ పంచాల్, బీదర్, సంగీత్ దర్బార్ ధార్మిక కార్యక్రమం మ. 12:00 గం.లకు వేదాంత సభా కార్యక్రమం తీర్థ ప్రసాద అన్నదాన కార్యక్రమం జరుప బడును. ౖ భజన కార్యక్రమాలు :తేది: 05-05-2026, గురువారం రా. 9:00 గం.లకు న్యామతాబాద్ భజన మండలి.తేది: 06-05-2026, శుక్రవారం రా. 9:00గం.లకు కుప్పానగర్ ఒ బిడకన్న భజన మండలి.తేది: 07-05-2026, శనివారం రా. 9:00గం.లకు నాగులపల్లి, సంగాపూర్ భజనమండలి.08-05-2026, ఆదివారం, రా. 9:00గం.లకు కన్జమాల్పూర్, భజన మండలి.09-05-2026, సోమవారం, రా. 9:00 గం.లకు మామిడ్గి, రాజోల, కల్బమల్ భజన మండలి, తేది: 10-05-2026, మంగళవారం, రా. 9:00 గం.లకు లక్ష్మీ నర్సింసా రెడ్డి, ఏడాకులపల్లి భజన మండలి, తేది: 11-05-2026 నాడు శిశి భూషణ హైదరాబాద్ ఒ దుర్గం చెరు శ్రీ మాతృతీ అనసూయ మాత శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆశీస్సులతో నిర్వహించబడును. తేది: 10-05-2026 ఆదివారము నాడు ఉదయం 7:00 గం.లకుగౌరీ గణపతి స్వస్తి పుణ్యాహవాచనం అంకురార్పణ ధ్వజారోహణం అఖండ దీపారాధన గోపూజ రుత్విక్ వరణం తీర్థ ప్రసాద వితరణసాయంత్ర 6:00 గం.లకుపునః గౌరీ పూజ గణపతి పూజ నవగ్రహ అష్టదిక్పాలక ఏకలింగతో మండల సర్వతో భద్ర మండల ఆరాధన అగ్ని ప్రతిష్ఠ ఆవాహిక మంటపదేవత హవనము మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ..తేది:11-05-2026.సోమవారము నాడు ఉ. 7:00 గం.లకునాడు ఉ. 7:00 గం.లకుమండప దేవత ఆరాధన కాశీ విశ్వనాథుడికి రుద్రాభిషేకము నవగ్రహ దేవతాపూజ నాగదేవత గురుపాదుక ఆంజనేయ స్వామి వారి అభిషేకార్చన కార్యక్రమం శ్రీ రుద్ర హోమము మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ.: 6.00 ఉదయంపునః పూజ దత్త హోమము మన్యు హోమము నవగ్రహ నాగదేవత హవనము మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ.తేది: 12-05-2026 మంగళవారము నాడు ఉదయం: 7:00 గం.లకు పునః పూజా కార్యక్రమం కాశీ విశ్వనాథుడికి మహా రుద్రాభిషేకము సకల దేవతా హవనము జయాది హోమము మహా పూర్ణాహుతి కార్యక్రమము శుభ ముహూర్తము విశాలాక్షి సమేత కాశీ విశ్వ నాథుడి కళ్యాణోత్సవ కార్యక్రమం మంగళ హారతి,ప్రతి రోజు సాయంత్రం భజన కార్యక్రమం ఉంటుంది కావునా భక్తులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని దత్తాత్రేయుడి కాశీ విశ్వనాథుడు. యొక్క అనుగ్రహం పొందగలరని కోరుతున్నాము.

# అడిషనల్ ఎస్పీని కలిసిన సర్పంచ్ సాయికిరణ్




**అందోలు, మే04, (ప్రజాజ్యోతి):** అందోలు మండలం నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ సోమవారం అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసారు. నూతనంగా అడిషనల్ పోలీస్ సూపరిండెంట్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారం, పోలీసులు-ప్రజల సమన్వయం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు చేశానని అవసరమైతే మరిన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసు యంత్రాంగానికి తమ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ సాయికిరణ్ అడిషనల్ ఎస్పీకి తెలిపినట్లు పేర్కొన్నారు.

# రాయికోడ్ ఘటనలో కండక్టర్ సస్పెండ్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 4:**



రాయికోడ్ వద్ద జరిగిన ఆర్టీసీ ఘటనలో బాధ్యుడైన కండక్టర్‌ను సంస్థ సస్పెండ్ చేసినట్లు నారాయణఖేడ్ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..మే 1న ఎంజిబిఎస్ నుంచి నారాయణఖేడ్ వెళ్తున్న బస్సును రాయికోడ్ వద్ద తనిఖీ చేసిన టిటిఐ అధికారులపై బస్సు కండక్టర్ వసంత్ దాడికి పాల్పడిన ఘటనను ఆర్టీసీ సంస్థ పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా విచారించిందన్నారు. విచారణలో కండక్టర్ డి.వసంత్ దోషిగా తేలడంతో అతనిని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు.

# ఖేడ్ మున్సిపల్ కోఆప్షన్ కాంగ్రెస్ కైవసం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 4:** నారాయణఖేడ్ మున్సిపల్ కోఆప్షన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ అన్నారు. ఎక్స్ అఫీషియల్ సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సమక్షంలో కోఆప్షన్ సభ్యులుగా మైనారిటీ విభాగంలో మొహమ్మద్ అబ్దుల్ ఖయుం(ముంతాజ్ ), అఫ్రీన్ సుల్తాన- అబ్దుల్ మోహిత్, జనరల్ మహిళా విభాగంలోశెట్టి రేష్మ - శంకర్, మాజీ ప్రజా ప్రతినిధి విభాగంలో కుర్మ నాగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మున్సిపాలిటీ అభివృద్ధిలో కోఆప్షన్ సభ్యుల సలహాలు, సూచనలు కీలకం అన్నారు. రాబోయే కాలంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, మహేష్ చౌహన్, షారుఖాన్, షాజియ తరన్నుమ్ ఎం.ఏ సుబుర్, ఫర్హాన బేగం మైతాబ్, వివేకానంద, సురేఖ, లక్ష్మణ్, విజయ్ బుజ్జి, నజీబ్, పి.రామకృష్ణ , జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రషీద్, మండల పార్టీ అధ్యక్షులు తాహేర్ అలీ,మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసానిపల్లి లో పూర్వ విద్యార్థులస్నేహోత్సవం నిర్వహణ




**కల్హే ర్. 4.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ లోని మాసన్పల్లి జిల్లా ఉన్నత పరిషత్ హైస్కూల్లో 2014-15 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. దశాబ్దం తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కలిసి ఉంటే కలదు సుఖమని రీతిలో ప్రతి ఒక్కరు తమ తమ కష్టాలను సుఖాలను పంచుకున్నారు అలాగే నూతనంగా చేరుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మెరుపైన విద్య ప్రభుత్వం పాఠశాలల అందుతుందని కావున ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సహాయ సహకారాలు అందుకోవాలని అలాగే మంచి ఉన్నత స్థాయికి చేరి గ్రామము అనే పాఠశాల యొక్క పేరు దేశ చరిత్ర ఈ ప్రయత్నం చేయాలని వారు విద్యార్థులకు పూర్వ విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు వక్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండి కూటమికి బుద్ధి రావాలి

**-ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**రామచంద్రపురం(మే 4 ప్రజాజ్యోతి):** రామచంద్రాపురంలోని తన నివాసంలో కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ చామకూర అంజిరెడ్డి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు మరియు సంక్షేమ పథకాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రాంతీయ భేదాలు సృష్టించిన ఇండి (×చీణ×) కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అంజిరెడ్డి విమర్శించారు.ఈ విజయం దేశాభివృద్ధికి నిదర్శనమని, ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలపరిచారని ఆయన అన్నారు.

# సదాశివపేటలో కేటీఆర్ పర్యటన

**-శనగ రైతుల కష్టాలపై కాంగ్రెస్ సర్కార్‌దే బాధ్యత**

**- "వారంలోగా కొనుగోళ్లు ప్రారంభించకపోతే రాష్ట్రవ్యాప్త ధర్నాలు" - ప్రభుత్వానికి కేటీఆర్ అల్టిమేటం**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్** :సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనగ పంట చేతికొచ్చి నెల రోజులు గడుస్తున్నా, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంపై కేటీఆర్ మండిపడ్డారు. ఇది దళారులకు లబ్ది చేకూర్చే ప్రయత్నమని ఆరోపించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరించిందని, రైతు భరోసా సక్రమంగా అందక రైతులు అల్లాడుతున్నారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో 11 సార్లు నిరాటంకంగా రైతుబంధు అందించామని, నేడు ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా మందగించాయని గుర్తు చేశారు.రాష్ట్రంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ అవినీతి జరిగిందని, అందుకే కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం తక్షణమే స్పందించి శనగలు, ధాన్యం కొనుగోలు చేయకపోతే.. రాబోయే వారం రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అండగా పోరాటం చేస్తాం. అవసరమైతే తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతాం."ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే వరకు తమ పోరాటం ఆగదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఘనంగా రైతు వారోత్సవాల నిర్వహణ





**రాయికోడ్ మే 04 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఈరోజు రాయికోడ్ మండలంలోని 7 రైతు వేదిక కార్యాలయాల్లో "రైతు వారోత్సవం కార్యక్రమం"ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంట రుణాల సద్వినియోగం, వ్యవసాయ యాంత్రీకరణ వంటి కీలక అంశాలపై శాస్త్రీయ విధానాలతో వివరించారు.రైతుల ఆదాయం పెంపు, దిగుబడి మెరుగుదల లక్ష్యంగా నూతన సాంకేతికతలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ విధానాలను అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారిణి సారిక, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేసిన మహిళా సంఘాల ప్రతినిధులు

**రామచంద్రపురం (మే4 ప్రజాజ్యోతి):** పటాన్‌చెరు పరిధిలోని మహిళా సంఘాల ప్రతినిధులు మరియు రిసోర్స్ పర్సన్లు (ఞా) సోమవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్తూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు.వేతనాలు పెంచాలని విజ్ఞప్తి:ఏళ్ల తరబడి తాము చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతున్నా, తమ వేతనాల్లో మార్పు లేకపోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని వివరించారు. తమ సేవలను గుర్తించి, గౌరవప్రదమైన వేతనాలు పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు ఎమ్మెల్సీని కోరారు.ఎమ్మెల్సీ హామీ:మహిళా ప్రతినిధుల సమస్యలపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి సానుకూలంగా స్పందించారు.



వారి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి మరియు వేతనాల పెంపునకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సంఘాల సభ్యులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సంగారెడ్డి జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయా వివరాలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు ఆందోల్, సంగారెడ్డి డివిజన్లకు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాలలో ప్రతి సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుపుతుందని తెలిపారు.డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే, డివిజనల్ స్థాయి అధికారులందరూ తమ తమ డివిజన్లలో తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై, అందినఫిర్యాదులనుసకాలంలోపరిశీలించిపరిష్కరించాలన్నారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేసిన తర్వాత 30 రోజులలోపు పరిష్కరించాలని, ఏవైనా కారణాల వల్ల ఆలస్యం అయితే వాటిని స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో డివిజన్ వారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం(134) ఫిర్యాదులు అందాయని, అందులో కలెక్టరేట్ కు 57 ఫిర్యాదులు , సంగారెడ్డి డివిజన్ కు 29, ఆందోల్ కు 02, నారాయణఖేడ్ కు 24, జహీరాబాద్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఏఓ

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 4:** నిజాంపేట్ మండల పరిధిలోని జంబికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి డీఏఓ శివప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సన్న వడ్లకు రూ.500 బోనస్ లభిస్తుందని, రైతులు ముందుకు వచ్చి సన్న రకాలను ఎక్కువగా పండించాలని సూచించారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంట మార్పిడి మరియు సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత, వాటి ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఏడీఏ నూతన్



కుమార్, ఏఈఓలు వంశీ వర్ధన్ గౌడ్, లక్ష్మీకాంత్, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి, ఎఫ్.పి.ఓ చైర్మన్ లింగారెడ్డి, నరసింహారెడ్డి, సాయిరెడ్డి, లింగయ్య తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# యూరియా, పురుగు మందుల వాడకం తగ్గించాలి

**- పంట పొలాల్లో పచ్చి రొట్టె సాగు చేయాలి**

**- రైతులతో జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కిరణ్ రెడ్డి, చిరంజీవి**



**అందోలు, మే04, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని పోతులబోగుడ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండలం పరిధిలోని పోతుల బోగుడులో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.కిరణ్ రెడ్డి, డా. చిరంజీవి లు పాల్గొని, రైతులతో పంటల పెంపకంలో మెలకువలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన అనేక ప్రశ్నలను, సందేహాలను శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు నివృత్తి చేశారు. ప్రధానంగా పంట ఎదుగుదల కోసం వాడే యూరియా క్రిమీ సంహారనుల వాడకం తగ్గించాలని సూచించారు. వీటిని అధికంగా వాడడం ద్వారా వాటిల్లే నష్టాలను రైతులకు వివరించి చెప్పారు. అధిక యూరియా క్రిమీ సంహారనులు ఎక్కువగా వాడడం ద్వారా భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చని, తద్వారా మట్టికి ఆరోగ్యం చేకూరుతుందని తెలియజేశారు. అధిక దిగుబడి కొరకు పంట మార్పిడి పద్ధతి అనుసరించాలని, ప్రతి సంవత్సరం ఒకే పంట వేయడం మానుకోవాలని సూచించారు. పంట వేసే 45 రోజుల ముందు పచ్చి రొట్టె పెంపకం చేపట్టాలని, పచ్చి రొట్టె పెంపకం ద్వారా పంటకు సహజ ఎరువులు, నత్రజని అందుతాయని పంట దిగుబడి కూడా పెరుగుతుందని తెలియజేశారు. రైతులు వరిలో దొడ్డు మరియు సన్న రకాలకు సంబంధించిన కొన్ని ప్రశ్నలు అడుగగా.. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన కొత్త వరి రకాల విత్తనాల లక్షణాల వివరాలను శాస్త్రవేత్తలు రైతులకు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి, విస్తరణ అధికారి కళ్యాణ్, సర్పంచ్ ముద్దాపురం రాజు, ఉప సర్పంచ్ దత్తు, ఆత్మ చైర్మన్ కచూర్ రావు, అభ్యుదయ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ ను కలసిన బొమ్మరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం



**అందోలు, మే04, (ప్రజాజ్యోతి):** వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ను సోమవారం బొమ్మ రెడ్డి గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం సంగారెడ్డి లోని మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో బొమ్మ రెడ్డి గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో అవసరమైన వివిధ అభివృద్ధి పనుల మంజూరు కొరకు వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రిని కలిసిన సందర్భంగా బొమ్మా రెడ్డి గూడెం సర్పంచ్ జైపాల్ నాయక్ ప్రజా జ్యోతితో మాట్లాడుతూ.. తమ గ్రామంలో అవసరమైన వివిధ అభివృద్ధి పనుల మంజూరు కోరుతూ వినతి పత్రాన్ని మంత్రికి సమర్పించగా వారు ఈ అంశంపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బొమ్మ రెడ్డి గూడెంకు ప్రజలు కోరిన అభివృద్ధి పనులను మంజూరు చేస్తానని చెప్పారన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కూడా కలిసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉపసర్పంచ్ రజిని గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, వార్డు సభ్యులు వడిత్య సుభాష్, నిలబాయి రాజు, మేనకా గణేష్, శారద బాబూలాల్, స్రవంతి గణపతి, విశ్రాంత బిహెచ్ఎల్ ఉద్యోగులు మూడ్ తారసింగ్, శంకర్ నాయక్, శివాజీ నాయక్, సంతోష్, ముదిరాజ్ సంఘం నాయకులు బొమ్మరాజు నర్సింలు, ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొగులయ్య, ప్రవీణ్, రవి లు పాల్గొన్నారు.



# మహిళా బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు పరాభవం



**అల్లాదుర్గం మే 04 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. పార్లమెంట్ సాక్షిగా మహిళా బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు ప్రజలు, మహిళ లోకం తగిన గుణపాఠం చెప్పిందని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం అన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ మహిళా బిల్లును వ్యతిరేకించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తో పాటు మహిళా వ్యతిరేక పార్టీలకు ఆయా రాష్ట్రాల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.. అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిలు ఘోర పరాభం వెనుక మహిళా శక్తి దాగి ఉందని ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకిస్తే ఇలాంటి ఫలితాలు పునరావతం అవుతాయని పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి అనూహ్య స్పందన

**-24 దరఖాస్తులు స్వీకరించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి**




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 4:** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. సబ్ కలెక్టర్ ఉమా హారతి స్వయంగా పిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 24 పిర్యాదులు రావడంతో సంబంధిత శాఖల అధికారులకు సమస్యలపై క్షుణ్ణంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, మండల పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, ఇరిగేషన్, వ్యవసాయం, విద్యాశాఖ, సివిల్ సప్లైస్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుండి స్వీకరించిన వినతులను పరిష్కరించారు.

# రమేష్ గౌరకు పీహెచ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌కు చెందిన పరిశోధక విద్యార్థి రమేష్ గౌర రసాయన శాస్త్రంలో పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించరు 'మెథిమజోల్, లెవోడోపా, మిటాపివాట్ సల్ఫేట్, వారెనిక్లిన్ టార్ట్రేట్ వంటి క్రియాశీల ఔషధ పదార్థాల వినూత్న సంశ్లేషణ పద్ధతుల అభివృద్ధి' అనే అంశంపై ఆయన సమగ్ర పరిశోధన నిర్వహించి తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శకుడిగా వ్యవహరించిన ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు తెలిపిన వివరాల ప్రకారం, రమేష్ చేసిన అధ్యయనం ఫార్మాస్యూటికల్ రంగానికి ఉపయోగపడేలా సమర్థవంతమైన, సురక్షితమైన మరియు ఆర్థికపరంగా లాభదాయకమైన సంశ్లేషణ మార్గాల రూపకల్పనపై దృష్టి సారించింది. ముఖ్యంగా నాలుగు కీలక ఏపీఐల తయారీలో దిగుబడిని పెంచడం, మలినాల నియంత్రణ, ప్రక్రియ భద్రత, పారిశ్రామిక స్థాయిలో అమలు సాధ్యత వంటి అంశాల్లోగణనీయమైనపురోగతి సాధించినట్టు పేర్కొన్నారు. మెథిమజోల్ తయారీలో క్వాలిటీ బై డిజైన్ ఆధారిత పద్ధతి, లెవోడోపాకు సరళమైన రెండు దశల సంశ్లేషణ, మిటాపివాట్ సల్ఫేట్ కోసం సమర్థవంతమైన బహుళ దశల మార్గం, అలాగే వారెనిక్లిన్ టార్ట్రేట్ తయారీలో నైట్రోసమైన్ రహిత విధానాన్ని అభివృద్ధి చేయడం ఈ పరిశోధన ప్రత్యేకతగా నిలిచాయి. ఇవి అధిక స్వచ్ఛతతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా రూపుదిద్దుకున్నాయని వివరించారు. అధునాతన విశ్లేషణ పద్ధతుల మద్దతుతో సాగిన ఈ పరిశోధన, ప్రాసెస్ కెమిస్ట్రీ రంగంలో పరిశ్రమలకు అనువైన ఆచరణాత్మక పరిష్కారాలను అందించగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రమేష్ గౌర పీహెచ్.డీ. సాధనపై గీతం యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు ఆయనను అభినందించారు. ఈ విజయం యువ పరిశోధకులకు ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే 4 :** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవాలు గత రెండు రోజులుగా మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రోజు గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు సన్నాయి డప్పు చప్పుల్లతో శివసత్తులు, పోతురాజుల విన్యాసాల నడుమ అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు చేశారు. అనంతరం దేవతలకు నైవేద్యం సమర్పించి తమ యొక్క మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగి తూగాడు.. మహిళను వేధించాడు

**- మత్తులో స్టీరింగ్ పట్టిన ఆర్టీసీ డ్రైవర్**

**- 70 మంది ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం**





**నర్సాపూర్ మే 04 (ప్రజాజ్యోతి):** మద్యం మత్తులో డ్రైవింగ్ సీటెక్కాడు.. బాధ్యతను గాలికొదిలేసి సుమారు 70 మంది ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టాడు. అంతటితో ఆగక ఓ మహిళా ప్రయాణికురాలితో అసభ్యంగా ప్రవర్తించి వికృత చేష్టలకు పాల్పడ్డాడు. మేడ్చల్ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ తిరుమలేష్ నిర్వాకమిది. సోమవారం నర్సాపూర్‌లో వెలుగుచూసిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మేడ్చల్ డిపో నుంచి నర్సాపూర్ వస్తున్న బస్సులో డ్రైవర్ తిరుమలేష్ మద్యం సేవించి స్టీరింగ్ పట్టాడు. బస్సులోని ఓ మహిళ పట్ల దురుసుగా, అసభ్యకరంగా ప్రవర్తించాడు. డ్రైవర్ తీరును గమనించిన ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. బస్సు నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణానికి చేరుకోగానే, బాధితురాలితో పాటు స్థానికులు డ్రైవర్‌ను అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. **మద్యం సేవించినట్లు నిర్ధారణః**పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌కు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా.. అతను మద్యం సేవించినట్లు నిర్ధారణ అయ్యింది. మత్తులో ఉన్న డ్రైవర్‌ను చూసి ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "పొరపాటున అదుపుతప్పి జరగరాని ప్రమాదం జరిగి ఉంటే మా ప్రాణాలకు ఎవరు బాధ్యులు?" అంటూ నిలదీశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన తిరుమలేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఎమ్మెల్యే రోహిత్ రావు కృషితోనే రూ. 8 కోట్లు మంజూరు

**పట్టణంలో ఏర్పాటు కానున్న 24.30 ఎకరాల వెంచర్**

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్, వైస్ చైర్మన్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 04 :** నివాస, వాణిజ్య, బహుళ అంతస్థుల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నాం ఎమ్మెల్యే రోహిత్ రావు, రాష్ట్ర నాయకులు హన్మంతరావులకు మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ చైర్పర్సన్ దొంతి నరేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రానికి తలమాణికంగా మాడ్రన్ వెంచర్ ఏర్పాటు చేసుకోబుతున్నందున ఎంతో సంతోషంగా ఉందని మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధికభూపతిరాజ్ అన్నారు. వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ తో కలిసి సోమవారం పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిల్లికొట్టాల్ శివారులో 24.30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబోయే వెంచరు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపికైన 8 మున్సిపాలిటీలలో మెదక్ మున్సిపాలిటీ ఉండటం పట్ల ఎమ్మెల్యే రోహిత్ రావు కృషి ఎంతో ఉందన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ప్రతి పాధనలు పంపాలని ఆదేశాలు రాగానే ఎమ్మెల్యే రోహిత్ రావు మాడ్రన్ వెంచర్ ప్రతి పాధించడం జరిగిందన్నారు. అంతేగా కుండా ఎప్పటికప్పుడు సిడిఎంఏకు ఫోన్ల ద్వారా సంప్రదించి కేంద్ర ప్రభుత్వ అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద ఎంపికయయ్యేలా కృషి చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున రూ.8 కోట్లు మం జూరవడం, 302 నివాస, వాణిజ్య, బహుళ అంతస్థుల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నందున మరోసారి ఎమ్మెల్యే రోహిత్ రావు, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు లకు చైర్పర్సన్ కానుగు రాధికభూపతిరాజ్, వైస్చర్మన్ దొంతి నరేష్ గౌడ్ లు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ 9 వార్డు కౌన్సిలర్ జుబైర్ అహ్మద్ హజ్ యాత్రకు బయలుదేరిన సందర్భంగా, మున్సిపల్ చైర్‌పర్సన్ కె. రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మరియు కౌన్సిలర్లు అయనను శాలువాతో సత్కరించారు.

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు కేంద్రాలు

**నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం**

**ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ప్రజాజ్యోతి/గుమ్మడిదల :** భారతీయ సంస్కృతిలో దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తున్నాయని..ప్రజల్లో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు అత్యంత అవశ్యకమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సుందర రామచంద్ర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయాల నిర్మాణాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. దేవాలయాలు మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు మార్గదర్శకాలు కావడంతో పాటు, సమాజానికి శాంతి, ఐక్యతను అందించే ముఖ్య కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ ఛైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ జి టి యూ జహీరాబాద్ జోన్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం

**జహీరాబాద్, మే 04(ప్రజా జ్యోతి న్యూస్) :** నియోజకవర్గ మండల మొగుడంపల్లి వాస్తవ్యులు మనసున్న మహారాజు, ఎందరినో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ వారికి విద్య, వైద్యం మరెన్నో ప్రాథమిక అవసరాలను తీరుస్తూ.. నిరంతరం ప్రజల కోసం ప్రజల మధ్య దీవిస్తూ.. ప్రజల శ్రేయస్సే తమ శ్రేయస్సుగా పరితాపిస్తూ.. కదిలే దేవుడులా సమాజ సేవకే అంకితమైన నిజమైన నాయకులు మన పట్లోల విజయ్ మోహన్ రెడ్డి కి భారతీయ జనతా పార్టీ ( బీజేపీ) తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా మరియు ఎస్ జి టి యూ క్యాలెండర్ కు సహకరించిన మొగుడంపల్లి సర్పంచ్ రాజు కి ఎస్ జి టి యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎస్ జి టి యూనియన్ చేసే సేవ కార్యక్రమంలో పాలుపంచుకొని, సంఘానికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌జిటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, జిల్లా కార్యదర్శి శివకుమార్, జహీరాబాద్ , న్యాల్కల్ మండల అధ్యక్షులు డాక్టర్ శివశేఖర్, కిష్టయ్య ,నాగరాజు, అధ్యక్షులు విశ్వనాథ్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు విజయ్, మొగుడంపల్లి అధ్యక్షులు బానోత్ కిషన్, ఝరాసంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ పాండు ఉపాధ్యాయు లు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.



# పెద్ద శంకరంపేట రైతు వేదికలో ఘనంగా రైతు వారోత్సవాలు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండలంలో రైతు వారోత్సవాలు ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు మండలంలోని శంకరంపేట, శివాయిపల్లి, రామోజీపల్లి క్లస్టర్లలో రైతులకు వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవసాయ అధికారి నాగమ కృష్ణ మాట్లాడుతూ రైతులు తమ భూముల నుంచి మట్టి నమూనాలు సేకరించి మట్టి పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది ఒకే పంట వేయకుండా పంట మార్పిడి పాటిస్తే భూమిలో సారం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. అలాగే మిశ్రమ పంటల సాగుతో ఒకే సమయంలో రెండు పంటల ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వరి పంటలో సన్న రకాల మెరుగైన వంగడాలు ఎంచుకోవాలని, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మళ్లి పురుగుమందుల అవశేషాలు లేని ఉత్పత్తులు సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు . విత్తన శుద్ధి ద్వారా మొదటినుంచే పురుగులు, రోగాల బారి నుంచి పంటను రక్షించుకోవచ్చని డెమో ద్వారా వివరించారు. రైతు నమోదు ప్రాధాన్యంపైనా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ప్రభుదాస్, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, విస్తీర్ణ అధికారులు వినీత్ కుమార్, శివాయిపల్లి, రామోజీ పల్లి క్లస్టర్ ఏఈవోలు అఖిల్, సుభాష్, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 4:**
ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు.భూసార పరీక్షల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమాలు మెదక్ జిల్లాలో పలు రైతు వేదికలలోఘనంగా జరుగుతున్నాయి.సోమవారం మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కౌడిపల్లి రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌడిపల్లి, చేగుంట, తూప్రాన్ లో కొందరు రైతులు ఆ దిశగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరలో ఉంది కనుక మార్కెట్ చేసుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "రైతు వారోత్సవాలు--2026" కార్యక్రమాన్ని జిల్లాలో మే 04 నుండి మే 09 వరకు అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికలు, క్లస్టర్ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ప్రజాభిమానాన్ని పొందేలా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం అత్యవసరమని తెలిపారు. అందుకోసం రైతు వారోత్సవాల ద్వారా ప్రతి రైతుకు నేరుగా చేరుకుని, క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో ఒక్క రైతు కూడా మిగలకుండా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతు వేదికలను కేంద్రబిందువుగా చేసుకుని రైతులతో ముఖాముఖి సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఏ డి ఏ పుణ్యవతి తాసిల్దార్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ ఏవో స్వప్న జాదవ్ అనిత వివిధ గ్రామాల సర్పంచులు రైతులు మైపాల్ రెడ్డి నరసింహారెడ్డి రైతులు సిబ్బంది పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- ఎస్సై ఆష్మద్ మోహినుద్దీన్**

**కొల్చారం, మే 4 ( ప్రజాజ్యోతి ):**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కొల్చారం ఎస్సై మోహినుద్దీన్ హెచ్చరించారు . మండల కేంద్రమైన కొల్చారం జాతీయ రహదారి పైన సోమవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల విషయమై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్ లు నడిపే వాహన దారులు సీట్ బెల్ట్ ధరించి వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై సుధాకర్,పోలీస్ సిబ్బంది అశోక్, మల్లేష్, రాజు ఉన్నారు.



# పెద్ద హనుమాన్ జయంతి ఆహ్వానం

**- మంత్రి అడ్లూరికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ అర్చకులు**



**జగిత్యాల ప్రతినిధి - నేటి ఉదయం :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి పెద్ద జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కొండగట్టు దేవాలయ అర్చకులు ఆలయ అధికారులు ఆహ్వాన పత్రికను సోమవారం హైదరాబాద్ లో అందజేశారు. పెద్ద హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించాలని జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని తక్కువ సమయంలో దర్శనమయ్యే విధంగా ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు.

# సామాజిక సేవకుడు భగవాన్ దాస్ షష్ఠి పూర్తికి సన్మానం



**ముంబై -నేటి ఉదయం:**
ముంబై మహానగరంలో స్వయం కృషి, శ్రమజీవిగా జీవిస్తూ ఇతరులకు సేవలు అందించే గోరంటాల భగవాన్‌దాస్ , ఆయన సతీమణి కవిత షష్ఠి పూర్తికి సమాజం వారు సంతోషంతో సన్మానించారు. ఆదివారం ముంబైలోని ప్రభాదేవి లోగల శ్రీమార్కండేయ పద్మశాలి యువక సంఘం ఆధ్వర్యంలో భగవాన్ దాస్ దంపతులకు పూల గుచ్ఛం ఇచ్చి శాల్వలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సహా శ్రీమార్కండేయ పద్మశాలి యువక సంఘం పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ సుఖ సంతోషాలతో దీర్ఘాయువుతో నిండి ఉండాలని దీవెనలు ఇచ్చారు. వాస్తవానికి భగవాన్ దాస్ జిల్లా వరంగల్ మండలం ఘనపూర్ స్టేషన్ తాటికొండ గ్రామ వాస్తవ్యులు. మహానగరంలో వర్లీలోని మొరార్జీ బట్టల మిల్లులో తమ విధిని నీతి నిజాయితీతో నిర్వహించిన శ్రమజీవి. మరోవైపు తమ సమాజం కోసం నిరంతరం సేవలను అందించిన ఘనత కూడా ఆయనకు ఉంది.

# పేకాట రాయుళ్ల పట్టివేత

**జగిత్యాల ప్రతినిధి -నేటి ఉదయం:**
పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసిన జగిత్యాల జిల్లా కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని కల్లూరు రోడ్డు శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఎండి రుషుకోద్దీన్, శ్రీనివాస్ , గోపి మౌనిక్, సాయికుమార్, దుబ్బాక అరుణ్ కుమార్ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 16150 లతోపాటు ఆరు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. పట్టణంతోపాటు మండలంలో పేకాట ఆడిన ఆడిపించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పున ప్రతిష్ఠ మహోత్సవం





**జగిత్యాల ప్రతినిధి-నేటి ఉదయం :**
శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పున: ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిర్మాణ దాత జున్నోని నారాయణ గౌడ్ పద్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పురోహితుడు మణికంఠ సారథ్యంలో, వేద మంత్రాలతో పునః ప్రతిష్ఠ గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ప్లాస్టిక్ రహితంగా ఉండడానికి భక్తులకు స్టీల్ ప్లేట్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఇక నుండి అయిలాపూర్ గ్రామంలో ప్రతీ అన్నదాన కార్యక్రమానికి, ఇతర కార్యక్రమాలకు అందించబడునని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ప్రసాద వితరణ సేవలో భాగంగా మార్గం లక్ష్మీ ఆధ్వర్యంలో వాలంటరీలుగా సేవ చేయడానికి 20 నుండి 30 మంది మహిళలు అన్నదాన కార్యక్రమంలో సేవ చేశారు. ఈ కార్యక్రమంలో కాలగిరి భూమ రెడ్డి, చిలివేరి గంగాధర్, నాగునూరి గంగాధర్ గౌడ్, డా. గోనె నాగచంద్ర ప్రకాష్, బండి శ్రీనివాస్ గౌడ్, తాటికొండ శ్రీకాంత్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మాసుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.